# విలువలు

బత్తుల వెంకట దుర్గా ప్రసాదరావు



నీలిమకూ కోరికలు ఉన్నాయి. కన్నవారింట నెరవేరలేదు. అత్తవారింటైనా తీర్చుకోవా లనుకుంది.

కొత్త మోజులోనే భర్త ఆసరాతో కోరికలు తీర్చుకోవాలి అనుకుంది. తొలి అస్త్రం సంధించింది. అత్తింట అడుగు పెట్టిన మొదటి నెలలోనే!

"ఇంకా బ్లాడ్ అండ్ వైట్ టీ.వి.యే. కలర్‌ది తీసుకుంటే బాగుంటుంది" అంది.

"మీది కలర్‌ది కాదుగా" అన్నాడు భర్త విశ్వం చిరునవ్వుతో.

"అందుకే ఇరుగు పొరుగువారి కలర్ టీ.వి.లకై ఎగబ్రాకేదానిని" అంది నీలిమ.

విశ్వం మాట్లాడలేదు.

"ఇక్కడా అదే అవస్థనా?" గుణుస్తున్నట్టు అంది.

విశ్వం ఏమీ అనలేదు.

వారం తర్వాత మళ్ళీ టీ.వి. ప్రస్తావన తెచ్చింది నీలిమ భర్త దగ్గర.

"నాది చిన్న ఉద్యోగం. సాధారణ జీతం. నాన్న పెన్షన్ కలుపుకుని సాఫీగా సాగిస్తున్నాం ఇంటిని. ప్రస్తుతం మోజులకు, ముచ్చట్లకు వీలు కాదు నీలిమా" అన్నాడు విశ్వం.

నీలిమకు ఇల్లు గుర్తుకు వచ్చింది. తండ్రి రాఘవరావు గుర్తుకు వచ్చారు.

రాఘవరావు రిటైర్డ్ టీచర్. గిరిజ ఆయన భార్య. వీరి ఏకైక సంతానం నీలిమ.

రాఘవరావు ఉద్యోగ విరమణ చేసిన ఏడాదిలోనే రెండు పోర్షన్ల ఇల్లు కట్టించారు. నీలిమకు పెళ్ళి చేశారు. వీటికై ఉన్న కొద్దిపాటి పొలం అమ్మేశారు. తొలి నుండి దుబారాకు అడ్డుకట్ట వేస్తూ కూడబెట్టిన డబ్బును ఖర్చు చేశారు.

"అంతా డబ్బు రూపాన్నే ఇచ్చే బదులు,

కానుకలుగా కలర్ టీ.వి. ఫ్రిజ్, వాషింగ్ మెషీన్, స్కూటర్ లాంటివి కొని ఇవ్వవచ్చుగా. ఇక్కడా పైసా పైసా లెక్కలేనా" అంది నీలిమ నిష్ఠూరంగా తండ్రితో - తన పెళ్ళిలో.

"మీ అత్తవారు డబ్బు అవసరమన్నారు. అందుకు తగ్గ కారణాలూ చెప్పారు. అబ్బాయికై కొన్ని అప్పులు చెయ్యవలసి వచ్చిందట. మనం ఇచ్చేది డబ్బు రూపేణా ఉండేలా చూడమని కోరారు. అందుకే ఇచ్చేది డబ్బుగా సర్దుబాటు చేస్తున్నాను. సంబంధం మంచిది. అందుకే అంతా ఊడ్చి ఇస్తున్నాను" అన్నారు రాఘవరావు.

"మనకు ఎలాగండీ?" అంది గిరిజ ఆ సందర్భంలోనే.

"సొంత ఇల్లు వుంది. పెన్షన్ వస్తోంది. చాల్లే మనకు" అన్నారు రాఘవరావు నిబ్బరంగా.

"ఏమిటి నీలిమా అలా ఉండిపోయావు?" విశ్వం ఆమెను కుదుపుతూ అడిగాడు.

నీలిమ ఆలోచనల్లో నుండి బయటపడింది. తన తల్లిదండ్రుల ద్వారా తన మోజులు నెరవేరలేదు. ఇక భర్త ద్వారా తీర్చుకోవాలి అనే ఆలోచనతో ఆమె వుంది.

"నేను అంటే మీకు ఇష్టమేనా?" నీలిమ అడిగింది గోముగా.

"అదేమిటి? ఎందుకు ఇష్టం వుండదు? నువ్వు నాకు బాగా ఇష్టపడ్డావు" అన్నాడు విశ్వం.

"నా మీద మీకు ప్రేమ లేదా?" అంది నీలిమ మురిపెంగా.

"అదేమిటీ? నువ్వు అంటే ప్రేమే కాదు, అభిమానమూ కూడా. నీ మూలంగానే కదా మీ వాళ్ళు నాకు చాలా డబ్బు ముట్టచెప్పారు. మా అప్పులన్నీ తీరాయి" అన్నాడు విశ్వం.

"నాపై మీకు ఎప్పుడూ అదే భావం ఉండాలి"

"తప్పక."

"మీరు నా మాట వింటారు కదూ"

"తప్పక"

" మా అమ్మా, నాన్నా నా మాటను కానిచ్చేవారు కాదు. మీరైనా నా మాట కానిస్తారా?"

"తప్పక..."

"ఒట్టు" అంది చేయి చాస్తూ నీలిమ.

సన్నగా నవ్వుతూ, ఆమె తల మీద చేయి వేసి, "ఒట్టు" అన్నాడు విశ్వం.

"మీరు నా మాట వింటే మనమూ అన్నీ సమకూర్చుకోవచ్చు." అంది నీలిమ.

విశ్వం ఏమీ అనలేదు.

"మా ఇరుగు పొరుగు వారు దర్జాగా వాయిదాల పద్ధతిలోనే అన్నీ సమకూర్చుకుంటున్నారు. మనలాంటి వారికి వాయిదా పద్ధతులు మేలైనవండీ" అంది నీలిమ.

విశ్వం దీర్ఘంగా ఊపిరి పీల్చి వదిలాడు. కానీ ఏమీ అనలేదు.

"ఏమంటారు" అంది నీలిమ.

"చూద్దాం" అన్నాడు విశ్వం.

"ఊహు... చేద్దాం అనండి" అంది నీలిమ.

"మా అమ్మా నాన్నలతో మాట్లాడదాం" అన్నాడు విశ్వం.

"మీరు సరేనంటే నేనే మీ వాళ్ళని మేనేజ్ చేసుకుంటాను"

విశ్వం ఏదో అనబోయాడు.

"సరేనా..." అంది నీలిమ అతడి మీదకు ఒరుగుతూ.

విశ్వం మరేమీ అనలేదు.

* * *

"మామయ్యగారూ... బయటకు వెళ్ళి మంచి టూ బెడ్ రూమ్స్ పోర్షన్ ఒకటి అద్దెకు చూడరాదండీ" అంది నీలిమ ఒక రోజున తన మామగారైన సూర్యారావుతో నెమ్మదిగా.

"అదేమిటమ్మా ఈ ఇల్లు బాగానే ఉందిగా..." అన్నారు సూర్యారావు.

"ఏం బాగుందండి.-సింగిల్ బెడ్ రూం. పైగా కబోర్డులేవి? షోకేస్‌లు లేవు. మొక్కలు పెంచుదామంటే స్థలం ఏదీ? టైల్స్‌రూఫ్. అద్దె పెరిగినా దర్జాగా మరో ఇంటిలో ఉంటే బాగుంటుంది" అంది నీలిమ.

"మరో కొంత హెచ్చించడమంటే మాటలా?" అంది అక్కడే ఉన్న నీలిమ అత్తయ్య అన్నపూర్ణ కల్పించుకుంటూ.

"అత్తయ్యగారూ, అంతగా సౌకర్యాలులేని ఈ ఇల్లు ఎందుకు? సర్దుకుపోతే ఇంకా చిన్న ఇల్లు దొరక్కపోదు" అంది నీలిమ నిష్ఠూరంగా.

"అబ్బాయిని అడిగి చూద్దామమ్మా" అన్నారు సూర్యారావు.

"వారే అన్నారు. గదిలో మేము, వరండాలో మీరేమిటని నొచ్చుకుంటున్నారు. ఏదోలా డబ్బు సర్దుబాటు చేసుకుందామనీ అన్నారు" అంది నీలిమ.

సూర్యారావు, అన్నపూర్ణ మొహాలు చూసుకున్నారు.

"మొదట రెండు మూడు ఇళ్ళు చూసిపెడితే, తర్వాత మీ అబ్బాయితో మాట్లాడి వాటిలో ఒకటి ఖాయపర్చుకుందాం. సరేనా?

అత్తయ్యగారూ, మీరు మామయ్యగారితో అలా వెళ్ళండి. పెద్దవారు, మొదట మీకు నచ్చితే అన్నీ సవ్యంగానే అవుతాయి" అంది నీలిమ.

సూర్యారావు, అన్నపూర్ణలు యాంత్రికంగా బయటకు నడిచారు.

* * *

"ఇల్లు మారాం. అద్దె పెరిగింది. మీకు తెలిసిందే. కనుక మనం వీలైనంత మేరకు ఖర్చులు తగ్గించుకుంటే బాగుంటుంది" అంది నీలిమ.

"అలాగని రాత్రులు ఈ రొట్టెలు తినడమంటే ఎలా అమ్మా" అంది అన్నపూర్ణ.

"ఏం మీ అబ్బాయి కూడా తింటున్నారుగా. అయినా నిప్పులమీద కాల్చిన రొట్టెలు ఆరోగ్యానికి మంచివి కూడా" అంది నీలిమ.

"అమ్మాయి చెప్పింది నిజమే" మాట మార్చే ప్రయత్నం చేశారు సూర్యారావు.

"ఆ.... అలా చెప్పండి మామయ్యా!" అంది సున్నితంగా.

* * *

ఒకరోజున

"మామయ్యగారూ! నాకీ మధ్య ఒంట్లో నలతగా ఉంటోంది. మీ అబ్బాయికి కుదరదు. కనుక, దయచేసి, ఉదయం, సాయంకాలం ఆ మొక్కలకు, పాదులకు మీరు నీళ్ళు పెట్టరూ. ఫ్రెష్ కూరలు వండుకుతినొచ్చు. పైగా కూరల

---

పాయసం పద్యాలు

## మానవీయ మూర్తి సాయి !

మాయల సంగతి అటుంచండి, సాయి
పుట్టపర్తి ప్రజాహిత కార్యక్రమాలు భేషోయి
రూపాయి దానానికి మనసొప్పని రోజులోయి
కోట్లు కుమ్మరిస్తున్నారు నమోస్తు సత్యసాయి!

## ఆర్ట్ ఆఫ్ రవివర్మ !

రవి వర్మ చిత్రాలు అపూర్వ కళాఖండాలు
భారతీయ సాంస్కృతీ సంప్రదాయాల జెండాలు
జనజీవన స్రవంతుల పదిలపర్చే ఉండీలు
సజీవత్వ ప్రతీకలు హరిత లతా కుండీలు!

## మంచి పత్రిక !

మంచి పత్రిక స్నేహ సౌరభాల మృత్తిక
ఒంటరితనానికి స్వస్తి, మస్తిష్కంతో కుస్తీ
ఆత్మీయత పంచుకొనే వైనం, జంటగా
ఉన్నట్టు భావన, ప్రాపంచికంగా దోస్తీ!

## జర దేఖో మియా !

ఏది శాశ్వతం? ప్రవర్తనా రీతి నిత్యం
మంచితనం రేపటికి నిలిచే సత్యం
వెంట వచ్చేవివే, రానివాటి కోసం
ఎందుకు ఆరాటం, వద్దు పగటి వేషం!

-.పాయసం సుబ్రహ్మణ్య మహర్షి



## భయపడ్డ లారా

'అందాజ్' చిత్రంలో కలిసి నటించిన లారాదత్తా తోటి నటి మాజీ మిస్ వరల్డ్ ప్రియాంకా చోప్రా బిహేవియర్‌ను చూసి భయపడి పోయింది. లారాదత్తా రిజర్వ్‌డ్‌గా ఉంటే ప్రియాంకా చోప్రా మాత్రం దర్శకుడు రాజ్ కన్వర్‌తో చాలా ఫ్రీగా మూవ్ అవడంతో లారా తన క్యారెక్టర్‌ను ఎక్కడ తక్కువ చేసి చూపుతారో అని భయపడింది. కానీ అలాంటిదేమీ జరగకపోవడంతో 'అందాజ్'లో లారాదత్తాకు మంచి పేరొచ్చింది. ఇప్పుడు లారా ఆఫర్స్ మీద ఆఫర్స్ వస్తుండటంతో ఆమె ఊపిరి పీల్చుకుంది.

ఖర్చు ఆదా అవుతుంది. ఏమంటారు?

అత్తమ్మగారూ! రెండు పూటలా వంటపని మీరు చూడరూ. మీ అబ్బాయికి మీ చేతి వంటల అలవాటు తప్పించడం ఏం బాగుంటుంది? అలసి వస్తారాయె. ఆయన సదుపాయాలు మారితే సర్దుకోలేకపోతున్నారు" అంది నీలిమ.

ఆ ముసలి శాల్తీల గొంతులు మరి పెగలలేదు.

* * *

"చూశారా మీ జీతం ప్లస్ మీ నాన్నగారి పెన్షన్ మొత్తంలో నుంచి నెలవారీ బడ్జెట్లు పోగా ఇంతవరకు మిగిల్చిన దానితో కలర్ టీ.వి. చిన్నచిన్న ఇంటి సామాన్లు సమకూర్చగలిగాను" అంది నీలిమ భర్తతో గొప్పగా ఒక రోజున.

విశ్వం మెచ్చుకోలుగా భార్య వంక చూశాడు.

"వాషింగ్ మెషీన్, వి.సి.డి.లకు ప్లాన్ చేస్తున్నాను. మీరు నా మాట ఇలాగే వినాలి మరి" అంది మురిపంగా భర్తను దగ్గరకు లాక్కుంటూ.

* * *

"కోడలి ఆగడాలు మితిమీరిపోతున్నాయి. అబ్బాయితో మాట్లాడండి" అంది అన్నపూర్ణ భర్తతో ఒక రాత్రి మంచంమీద నడుము వాల్చుతూ.

"ఏం చెప్తామే. వాడికి తెలియనిదా?" అన్నారు సూర్యారావు చేత్తో కాళ్ళు పిసుక్కుంటూ.

"అవునండీ. మనం ఇంకా ఇంతేసి ఇంటి చాకిరీ చేయడం నీలుకావడం లేదండీ. పైగా ఫలహారాలు బంద్. కొలత భోజనాలు... పొదుపు పేరున చాలా ఇబ్బందులు పడుతున్నాం." అంది అన్నపూర్ణ.

సూర్యారావు ఏమీ అనలేకపోయారు. ఆలోచనల్లో పడ్డారు.

* * *

"ఫోన్‌కి అప్లయి చేశారా?" అడిగింది నీలిమ.

"ఆఁ... చేశాను నీలిమా!" చెప్పాడు విశ్వం.

"ప్రభుత్వం రేట్లు బాగా తగ్గించింది. మనకు బాగుంటుంది" అంది నీలిమ.

విశ్వం ఏమీ అనలేదు.

"వాషింగ్ మెషీన్, వి.సి.డి.ల చివరి వాయిదాలు సాయంకాలం వెళ్ళి కట్టేస్తాను. డీలర్‌ని వాకబు చేస్తే, స్కూటర్ కూడా వాయిదాల రూపాన ఇస్తానన్నాడు.

మనం వాయిదాలు సక్రమంగా చెల్లిస్తున్నాం కదా! వాడు మనల్ని తెగ పొగుడుతుంటాడు.

మీ సహకారం నాకు ఎప్పుడూ ఇలానే ఉండాలి. మా మంచి శ్రీవారు" అంది భర్త బుగ్గన ముద్దు పెడుతూ.

"ఆఫీసులో మీ లోన్ పేపర్లు కదులుతున్నాయా?" అడిగింది వెంటనే.

"ఆఁ... ఆఁ..." అన్నాడు విశ్వం.

"అందులో కాస్త చొరవ చూపండి" అంది.

"అలాగే..." అంటూ ఆఫీసుకు బయలుదేరాడు విశ్వం.

* * *

"హలో! రాజేశ్వరి ఆంటీయా?" ఫోన్‌లో మాట్లాడుతోంది నీలిమ.

"ఎవరూ?" అటు రాజేశ్వరి మాట్లాడుతోంది.

"నేనాంటీ.... నీలిమను"....

"నీలిమా... ఆఁ నీలిమా ఎలా ఉన్నావమ్మా?"

"బాగున్నాను. ఉదయమే మాకు ఫోన్ వచ్చింది ఆంటీ. ఒకసారి మా అమ్మని పిలుస్తారా?"

"అలాగే..."

నిముషం తర్వాత ఫోన్ దగ్గరకు వచ్చి, "నీలిమా!" అంది గిరిజ ఫోన్‌లో.

"అమ్మా! బాగున్నావా?"

"ఆఁ.... నువ్వు ఎలా ఉన్నావు?"

"మేము బాగానే ఉన్నాం. ఉత్తరాల బాధ తప్పిందమ్మా. ఇక ఎంచక్కా ఫోన్‌లో మాట్లాడుకోవచ్చు. ఇల్లు మార్చాను. చాలా వస్తువులు సమకూర్చుకున్నాను. ఉత్తరాలు రాశానుగా. ఒకసారి రామ్మా!" అంది నీలిమ.

"అలాగేనమ్మా! మాకూ నిన్ను చూడాలని ఉందమ్మా. నువ్వు పిలిచే వరకూ రావద్దు అన్నావుగా".

"ఇప్పటికి బాగా వసతులు సమకూరాయి. నువ్వు, నాన్న రండమ్మా. వచ్చేముందు ఫోన్

## ఇవ్వాలనిపించింది!



ప్రస్తుతం రాణీముఖర్జీ బాలీవుడ్‌లో సక్సెస్ ఫుల్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెలిసిందే. నిర్మాత, దర్శకులను ఆకట్టుకోవడం రాణీముఖర్జీకి తెలిసినంతగా మరే ఇతర హీరోయిన్‌కు తెలియదు అని హీరోయిన్లందరూ ఏక కంఠంతో అనే మాట. ఇది నిజం కాదని రాణీముఖర్జీ కొట్టి పారేసినా, సంజయ్‌లీలా భన్సాలీకి రాణీముఖర్జీ ఓ మార్బుల్ చెస్ సెట్ గిఫ్ట్‌గా ఇచ్చిందన్న విషయం వార్తల్లోకి ఎక్కింది.. ఈ ఒక్క విషయం చాలు కదా నువ్వు చెప్పింది నిజం కాదనడానికి అని రాణీముఖర్జీని అడిగితే, 'కొరకొర తినేటట్లు ఓ చూపు చూసి సంజయ్‌కు చెస్ ఆడటం అంటే ఇష్టం. అతనికి చెస్ సెట్‌ను గిఫ్ట్‌గా ఇవ్వాలనిపించింది అందుకే ఇచ్చాను అంది.



## సోదరిగా కీర్తిరెడ్డి

ఒకప్పుడు హీరోయిన్‌గా నటించిన కీర్తి రెడ్డి ఆఫర్స్ రాకపోవడంతో చివరికి హీరోలకు సోదరిగా నటించడానికి ఒప్పుకుంది. 'అర్జున్' సినిమాలో మహేష్‌కు సోదరిగా కీర్తి రెడ్డి నటిస్తోంది. ఈ చిత్రంలో శ్రియ హీరోయిన్‌గా నటిస్తోంది. బాలీవుడ్ ఆఫర్స్ కోసం టాలీవుడ్ ఆఫర్స్‌ను తిరస్కరించిన కీర్తిరెడ్డి రెంటికి చెడ్డ రేవడిలా మారింది. అసలు ఆమెకు తమ సినిమాల్లో ఛాన్స్‌లు ఇచ్చే వారే కరువయ్యారు. దీనితో ఎలాంటి పాత్రలకైనా కీర్తి సిద్ధపడినట్లు తెలుస్తోంది.

చెయ్యండి. నా ఫోన్ నెంబరు చెప్తాను, రాజేశ్వరి ఆంటీకి ఫోన్ ఇవ్వు, రాసుకుంటుంది" అంది నీలిమ.

కొద్దిసేపటి తర్వాత, రాజేశ్వరి ఫోన్‌లో మాట్లాడింది "చెప్పు నీలిమా".

తమ ఫోన్ నెంబరు చెప్పి "అమ్మకు నెంబరు ఇవ్వు ఆంటీ" అంటూ ఫోన్ పెట్టేసింది నీలిమ.

* * *

"రండి... రండి" గుమ్మంలో పలకరించి, ఇంట్లోకి ఆహ్వానించింది నీలిమ తన తల్లిదండ్రులను.

"రైలు లేటండీ" అడిగింది స్టేషన్‌కు వెళ్ళిన భర్తను.

"అరగంట లేటు నీలిమా" చెప్పాడు విశ్వం చేతిలో లగేజీని క్రింద పెడుతూ.

వియ్యంకుడును, వియ్యపురాలును పలకరించారు విశ్వం తల్లిదండ్రులు హాలులో.

విశ్వం తిరిగి ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

వెంటనే ఇంటినీ, సమకూర్చుకున్న వస్తువులనూ చూపించింది నీలిమ తన తల్లిదండ్రులకు.

పిమ్మట, "ప్రయాణం చేసి వచ్చారు. విశ్రాంతి తీసుకోండి" అంటూ ఒక గదిలో తన తల్లిదండ్రులను కూర్చుండబెట్టింది.

"మేము మీ అత్తమామల దగ్గర కూర్చుంటామమ్మా! బాగోదు" అంటున్న తన తల్లిదండ్రులతో...

"'వాళ్ళు రెస్టు తీసుకుంటున్నారు. వయస్సు మీరింది కదా! ఎక్కువగా పడుకోడానికి, ఒంటరిగా ఉండడానికి వారు ఇష్టపడుతున్నారు" అంది నీలిమ.

అడపా దడపా తన తల్లిదండ్రుల వద్ద నుండి బయటకు వస్తూ, తన అత్తకు వంటపని, మామకు బజారు పని పురమాయిస్తోంది చాలా సౌమ్యంగా.

* * *

గిరిజ, రాఘవరావులు కూతురు ఇంటి వద్ద మూడు రోజులు ఉండి తిరిగి ప్రయాణం అయ్యారు.

వాళ్ళను రైలెక్కించి ఆఫీసుకు వెళ్ళిపోయాడు విశ్వం.

రైలు కదిలింది.

"అమ్మాయి ప్రవర్తన గమనించావా?" అడిగారు రాఘవరావు ప్రక్కనే కూర్చున్న భార్యను.

"ఆఁ... బాగా తెలివి మీరింది" అంది గిరిజ.

"తన కోరికలకు భర్తను చెంగున కట్టుకుంది" అన్నారు రాఘవరావు.

"అవునవును. అబ్బాయి పల్లెత్తి మాట్లాడ్డంలేదు" అంది గిరిజ.

"అలాగే తమ అత్తమామల విషయంలో ఏదో మభ్యం వుంది" అన్నారు రాఘవరావు.

"నిజమే! వాళ్ళతో మాట్లాడే అవకాశం కూడా రానీయలేదు అది".

"నువ్వూ గ్రహించావన్న మాట. మనం అక్కడున్న రోజుల్లో ఇంటిపట్టున మనను ఉంచిందా? గుళ్ళూ గోపురాలని, చూడతగ్గ పరిసరాలని ఎక్కువగా ఊరంతా తిప్పింది".

గిరిజ అవునన్నట్టు తలూపింది.

"ఆ వంటలు ఇది చేసినట్టు లేవు".

"అవునవును. దాని మొహం అంత బాగా అది వంటలు ఎప్పుడు చేసింది? ఏమైనా ఇప్పుడు అది ఎంతో మారింది.".


"చాలా గొప్పంగా అన్నీ చేస్తోంది సుమీ. కానీ, ఆమె అత్తమామలు గుంభనంగా ఉన్నారు".


చిన్నగా తలాడియించింది గిరిజ.

రైలు పయనిస్తోంది.

* * *

"బాబూ! నేను, మీ అమ్మా ఓల్డ్ హోంలో చేరాలనుకుంటున్నాం" అన్నారు సూర్యారావు విశ్వంతో ఒక రోజున.





## 'ముద్దుల' ట్రెండ్

హిందీ సినిమాల్లో ప్రస్తుతం ముద్దుల ట్రెండ్ జోరుగా సాగుతోంది. 'ఖ్వాయిష్' సినిమాలో 17 ముద్దు సీన్స్‌తో మొదలైన ఈ పరంపర 'బూమ్'లో కూడా కొనసాగుతోంది. ముఖ్యంగా ముద్దుల ట్రెండ్ యువతను బాగా ఆకట్టుకుండటంతో ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద హిట్ అవుతున్నాయి. 'ఖ్వాయిష్' సినిమా సూపర్ హిట్ అయింది. 'బూమ్' సంగతి మాత్రం సినిమా విడుదలైతే కానీ హిట్టా లేక ఫట్టా అన్నది తెలీలేదు. ఒక వేళ 'బూమ్' హిట్ అయితే ఇక రాబోయే సినిమాల్లో ముద్దుల ట్రెండ్ ఎక్స్‌పోజింగ్‌కు మాదిరిగా నిరంతరం కొనసాగే అవకాశం ఉంది.

* * *

"అదేమిటి" అన్నాడు విశ్వం విస్మయంగా.

"ఏమీ లేదు, మా ఏజ్ వారంతా ఉంటారు. కాలక్షేపం అవుతుంది".

"నీలిమకు చెబ్దాం" అన్నాడు విశ్వం. వెంటనే భార్యను పిలిచాడు.

నీలిమ వచ్చింది.

విశ్వం విషయం చెప్పాడు.

"చాలా డబ్బు అవుతుందిగా!" అంది నీలిమ వెంటనే.

"నా పెన్షన్ సరిపోతోందిట..."

"మీ పెన్షనా..."

"ఆఁ... మీకు మా రాబడి తగ్గినా, మా ఖర్చులూ మిగులుతాయిగా..."

'నొప్పించక... తానొవ్వక...' అనే రీతిలో భర్త మాట్లాడ్డం అన్నపూర్ణకు నచ్చింది అప్పటికి.

"పెద్దలు. మీ ఇష్టం" అనేసింది నీలిమ.

వెంటనే భర్తను పిలుచుకుని అక్కడ నుండి వెళ్ళిపోయింది.

* * *

ఫోన్‌లో తల్లితో మాట్లాడుతోంది నీలిమ - ఒక రోజున.

"మీ అత్తమామలు బాగున్నారా?" అడిగింది గిరిజ.

"వాళ్ళు ఈ మధ్యన ఓల్డ్ హోంలో చేరారు" చెప్పింది నీలిమ.

"అదేమిటమ్మా?"

"వాళ్ళకి అక్కడ బాగుంటుందని".

గిరిజన ఏదో అనబోయింది.

నీలిమ ఫోన్ కట్ చేసేసింది.

ఆ రాత్రి నీలిమకు రాఘవరావు ఫోన్ చేశారు. ఆమె అత్తమామల విషయం మాట్లాడారు.

"అవును నాన్నా, మా ఆయనతో మాట్లాడారు. వాళ్ళ ఇష్టంగానే వెళ్ళిపోయారు." చెప్పింది నీలిమ.

"ఏ హోంలో చేరారు?"

అడ్రస్ చెప్పింది నీలిమ.

"ఉదయం అమ్మతో మాట్లాడుతూ ఫోన్ పెట్టేశావట"

"అబ్బే లేదు నాన్నా. ఫోన్ కట్ అయిపోయింది." అంటూ ఏదో చెప్పబోయింది.

"ఉంటాను" అంటూ ఫోన్ పెట్టేశారు రాఘవరావు.

ఫోన్ కట్ కావడంతో నీలిమ ఫోన్ రిసీవర్ దించేసింది.

* * *

బస్సు దిగి నేరుగా వియ్యపువారు ఉంటున్న ఓల్డ్ హోంకు వెళ్ళారు రాఘవరావు, గిరిజలు.

అక్కడ తమ వియ్యపువారిని చూసి నొచ్చుకున్నారు.

"మాతో ఒక మాట అనవలసింది" అన్నారు రాఘవరావు.

"ఏం చెప్తాం బావగారూ" అన్నారు సూర్యారావు.

"మా సర్దుకుపోయే తత్వం పోనుపోను వెలవెలపోయింది. పైగా అలుసు అయ్యింది" అంది అన్నపూర్ణ.

"జరిగిందేదో జరిగిపోయింది. ఇక అవి మర్చిపోండి" అంది గిరిజ.

"అవును. ఇంటికి పోదాం రండి" అన్నారు రాఘవరావు.

"ఆ ఇంటికా?" అన్నారు సూర్యారావు.

"కాదు మా ఇంటికి" అంది గిరిజ.

సూర్యారావు ఏదో అనబోయారు.

"ముందులేవండి బావగారు" అన్నారు రాఘవరావు లేస్తూ.

"రండి వదినగారూ!" అంది గిరిజ కూడా లేస్తూ.

అప్పటికీ వాళ్ళల్లో ఏ చలనమూ లేదు.

"చెల్లెమ్మా, నీ అన్నా, తమ్ముడు పిలిస్తే కాదంటావా? బావగారూ, పిల్లల ప్రవర్తనతో మనం చెయ్యని తప్పుకు గురి అయ్యాము. నన్ను బావగారే అంటారో, స్నేహితుడే అంటారో మీ ఇష్టం. నా మాట కాదనకండి. నా చెల్లెమ్మతో కలిసి మీరు మాతో రండి" అన్నారు రాఘవరావు.

సూర్యారావు, అన్నపూర్ణలు మరేమీ మాట్లాడలేక లేచారు.

* * *

ఒకరోజున పోస్టు ద్వారా వచ్చిన రిజిష్టర్డ్ దస్తావేజు కాగితాలను చూసి, నీలిమ ఆశ్చర్యపోయింది.

అందులో....

తమ రెండు పోర్షన్‌ల ఇల్లులో, ఒక పోర్షన్‌ను తన పేరున, దాన విక్రయాది సర్వ హక్కులతో తన తండ్రి పక్కాగా రాసి ఇస్తున్నట్టు వుండడం నీలిమను మరింత గాభరా పెట్టింది.

అలాగే, రెండో పోర్షన్‌ను, తన తల్లిదండ్రులు, అత్తమామల పేరున, వారి సమిష్టి హక్కుగా దఖలుపడేలా మరియు వారి తదనంతరం ఆ పోర్షన్ ఓల్డ్ హోంకు చెందేలా తన తండ్రి రాయడం నీలిమను గందరగోళంలో నెట్టేసింది.

భర్త విశ్వం రాగానే విషయం చెప్పి, ఎకాఎకిన తన కన్నవారి ఊరు బయలుదేరింది నీలిమ భర్తతో కలిసి.

* * *

"ఇదేమిటి?" నీలిమ అడిగింది దస్తావేజు కాగితాలను చూపుతూ తన తల్లిదండ్రులను.

"ఒక సమంజసమైన చర్య" అన్నారు ఒకరు.

"ఇది సరైన 'సర్దుకుపోవడం' అంటే...." అన్నారు మరొకరు.

"ఇది సానుభూతి కాదు, సమర్థనీయం" అన్నారు వేరొకరు.నీలిమ, విశ్వంలు చేష్టలుడిగి వుండిపోయారు.